అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, ఉపాధి కార్మికులు

ఉపాధి హామీని కొనసాగించండి

- రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి ఆర్ఎఎంజి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. ఉపాధి చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని నినాదాలు చేశారు. పేదలకు ఉపాధిని దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని, 60, 40 శాతం నిధులతో రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతోందని పలువురు నాయకులు తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసననుద్దేశించి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం జిల్లాలోనూ పలుచోట్ల నిరసనలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు మండలాల్లో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. చింతపల్లి, హుకుంపేట, అరకులోయల్లో జరిగిన నిరసనల్లో గిరిజన కార్మికులు పాల్గొన్నారు. కర్నూలు జిల్లా కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ.. ఉపాధి చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేయడం తగదన్నారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో రూ.మూడు లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఈ ఏడాది రూ.92 కోట్లు కేటాయించిందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. ఉపాధి చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే చర్యల్లో భాగంగానే విబిజి ఆర్ఎఎం జి పథకం తీసుకువచ్చిందన్నారు. ఈ పథకానికి టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం విచారకరమన్నారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ సర్పవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

శ్రీకాకుళం జిల్లాలోని 16 మండలాల్లో ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు. నెల్లూరు, నంద్యాల, ఉమ్మడి పశ్చిమగోదావరి, ఒంగోలు, విజయనగరం జిల్లావ్యాప్తంగా తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. అనంతపురం జిల్లాలో ఆత్మకూరు, పుట్లూరు, సత్యసాయి జిల్లా పరిధిలో ధర్మవరం, ముదిగుబ్బ, చిలమత్తూరు, బత్తలపల్లి తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టిన అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు.

పార్లమెంట్ ఉభయ సభల నుండి
ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ : ఆర్మీ మాజీ చీఫ్ నరవణె జ్ఞాపకాల పుస్తకంలోని విషయాలను ఉటంకిస్తూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను మాట్లాడేందుకు అనుమతించకపోవడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. దీంతో లోక్‌సభ పలుసార్లు వాయిదా పడింది. మొత్తంగా నాలుగవ రోజు కూడా చర్చలేకుండానే ముగిసింది. ఒక దశలో నిరసనలు ఇలాగే కొనసాగుతుండడంతో ప్రధానిని సభకు రావద్దని తానే సూచించానని స్పీకర్ ఓం బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. దాంతో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోడీ సమాధానం చెప్పకుండానే లోక్‌సభ ధన్యావాదాలు తెలిపే తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యసభలో ప్రధాని ప్రసంగించారు. ఆ సమయంలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ప్రధాని తన ప్రసంగంలో ప్రతిపక్షాలపై తీవ్రంగా విమర్శలు చేశారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్దడానికే చాలా సమయాన్ని, తమ శక్తి సామర్థ్యాలను వెచ్చించాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. ఆదివాసీలు, మహళలు, సిక్కులు, ఈశాన్య ప్రాంతాల వారిని ప్రతిపక్షాలు అవమానిస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసీ మహిళ అయిన రాష్ట్రపతిని అగౌరవపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రజలను సమస్యలతో ఎలా పోలుస్తారని ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిర వంటి కాంగ్రెస్ నేతలకు ఈ అలవాటు వుందన్నారు. 140కోట్ల మంది ప్రజలు వున్నారంటే 140కోట్ల పరిష్కారాలు కూడా వున్నాయని తామనుకుంటామని, అదే కాంగ్రెస్‌కు, తమకు తేడా అని చెప్పుకున్నారు. వారికి రాజ్యాంగం గురించే మాట్లాడే హక్కు లేదన్నారు. వారి వారి రాష్ట్రాల్లో పరిస్థితులు ఇంతకంటే అధ్వాన్నంగా వున్నాయని, కానీ ఆ ప్రతిపక్షాల సభ్యులు ఇక్కడ పార్లమెంట్‌లో మాత్రం ప్రసంగాలు చేసేస్తున్నారని మోడీ విమర్శించారు. అక్రమంగా వలసవచ్చి ఇక్కడ స్థిరపడిపోయిన వారు తమ ఉద్యోగాలు లాక్కుంటుంటే యువత వారిని ఎలా క్షమిస్తారంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించడం గమనార్హం. ప్రధాని ప్రసంగిస్తుండగా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించారు. మౌనంగా వుండాల్సింది గా, వారి వారి స్థానాలకు వెళ్ళాల్సిందిగా స్పీకర్ పదే పదే వారిని అభ్యర్థించారు.


ప్రధాని మోడీ ప్రసంగాన్ని బహిష్కరిస్తూ పార్లమెంట్ నుంచి వాకౌట్ చేస్తున్న ప్రతిపక్ష నేతలు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అనుమతించా లన్నదే వారు డిమాండ్ చేశారు. అలాగే నెహ్రూ సహా ఇతర నేతలను అవమానిస్తే ఊరుకునేది లేదని అన్నారు. పాలక పక్ష సభ్యులు వెట్టి చాకిరి కార్మికులని కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. పాలక పార్టీ చేస్తున్నట్లుగా ప్రతిపక్షం ఇతరులపై మూక దాడి చేయదని, లేదా దూషించదని అన్నారు. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై చర్చ జరగాలని కోరుతూ లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఇండియా బ్లాక్ సభ్యులందరూ ఈ వాణిజ్య ఒప్పందంపై చర్చ జరగాలని పట్టుబట్టారు.

లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతిని కలిపితేనే పార్లమెంట్ : జాన్ బ్రిట్టాస్

లోక్‌సభలో సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి కలిపితేనే పార్లమెంట్ అవుతుందని, కానీ పార్లమెంట్ ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి దూరంగా వున్నారన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత స్థానం చాలా కీలకమైనదన్నారు. "ప్రధాని పదవిని మేం గౌరవించినట్లుగానే, మీరు ప్రతిపక్ష నేత పదవిని గౌరవించాలి." అని పాలక పక్ష సభ్యులకు సూచించారు.

ఈ పరిస్థితి కొంచెం సేపు కొనసాగిన తర్వాత ప్రతిపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. తర్వాత లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అనూహ్యమైన రీతిలో నిరసనలు చేపట్టడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా వున్నాయని తనకు సమాచారముందని అందుకే ప్రధానిని రావద్దని సూచించానని చెప్పారు. ధన్యవాదాల తీర్మానానికి ప్రతిపక్షాలు సూచించిన సవరణలపై ఓటింగ్ నిర్వహించగా, అవి వీగిపోయాయి.

త్వరలో అమెరికాతో గస్తీ విమానాల ఒప్పందం

న్యూఢిల్లీ : జలాంతర్గాములను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసే ఆరు పీ-81 విమానాల కొనుగోలుకు సంబంధించి భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదరబోతోంది. దీని విలువ సుమారు మూడు బిలియన్ డాలర్లు. ఈ విమానాలు జలాంతర్గాములను ధ్వంసం చేస్తాయి. సముద్రంలో కదలికలపై నిఘా వేస్తాయి. భారత నౌకాదళం ఇప్పటికే 12 పీ-81 సముద్ర గస్తీ విమానాలను గోవాలోని అరకోణంలో ఉంచింది. అక్కడి నుంచి అవి తూర్పు, పశ్చిమ సముద్ర సరిహద్దులపై నిఘా వేసి ఉంచుతున్నాయి. తాజాగా ఆరు విమానాల కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనకు రక్షణ మంత్రిత్వ శాఖ త్వరలోనే పచ్చజెండా ఊపుతుందని భావిస్తున్నారు.

ఇక వాటర్ రెగ్యులేటరీ కమిషన్
రాష్ట్రంలో కొత్తనీటి పాలసీపై కసరత్తు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో నీటి సరఫరాకు సంబంధించి తీసుకురానున్న కొత్త పాలసీలో భాగంగా వాటర్ రెగ్యులేటరీ కమిషన్ కూడా ఏర్పాటు కానున్నట్లు తెలిసింది. వ్యవసాయం, తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకోసం నీటి సరఫరాలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ పాలసీలో ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. దీనికి 'జలం... మన బలం' లేదా 'జలం భద్రత ..భవిష్యత్' అనే పేర్లు పెట్టాలని నిర్ణయించినట్లు ప్రాథమికంగా తెలిసింది. గ్రతంలోనే ప్రపంచబ్యాంకు విద్యుత్‌కు, నీటికి రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ ఆదేశాల అమలులో భాగంగానే కొత్త నీటి విధానం, రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు జరగనుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం దీని లక్ష్యంగా చెబుతున్నారు. తొలుత పరిశ్రమలతో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, దీన్ని సరిదిద్దేందుకు నీటిని వాడుకోవాల్సి ఉందని, అలా చేయాలంటే కమిషన్ అవసరం ఉందని పాలసీలో పేర్కొన్నట్లు సమాచారం. నీటి వినియోగానికి సంబంధించిన అంశాలన్నిటినీ రెగ్యులేటరీ కమిషన్ పర్యవేక్షించే అవకాశం ఉందని, ప్రస్తుత పాలసీలో అంత లోతైన అంశాలు ప్రస్తావించకపోయినా రెగ్యులేటరీ కమిషన్ ఉద్దేశం అదేనని, ఇక నుండి నీటి వినియోగానికి పూర్తి స్థాయిలో వినియోగ ఛార్జీలు(యూజర్‌ఛార్జీలు) వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని నివేదికలో పేర్కొన్నారు. ప్రపంచబ్యాంకు సంస్కరణల్లో భాగంగా నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి కాలువలకు మీటర్లు పెట్టి నీటిని లెక్కించాలనే ప్రతిపాదన గతంలో చేసిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. ఇప్పుడు కొత్తగా రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం చర్చనీయాంశం అయింది.

ఉబెర్, ఓలా తరహాలో
'భారత్ టాక్సీ'

న్యూఢిల్లీ : ఉబెర్, ఓలా, రాపిడో తరహాలో కేంద్ర ప్రభుత్వం సహకార రంగంలో తొలిసారిగా 'భారత్ టాక్సీ' యాప్‌ను ప్రారంభించింది. కేంద్ర హోం, సహకార రంగ శాఖల మంత్రి అమిత్ షా ఈ యాప్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండేళ్లలో దేశవ్యాప్తంగా ఈ యాప్ సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహన సేవలను ప్రజలు పొందవచ్చు. దేశంలో ప్రస్తుతం రైడ్-హెయిలింగ్ మార్కెట్లో ఉబెర్, ఓలా, రాపిడో వంటి సంస్థల ఆధిపత్యం నడుస్తోన్న సంగతి తెలిసిందే. 8 ప్రముఖ సంస్థల సహకారంతో ఈ ప్లాట్‌ఫామ్‌ను గతేడాది డిసెంబరు 2న ఢిల్లీ, ఎన్‌సిఆర్, గుజరాత్‌లో పైలట్ ప్రోగ్రామ్‌గా ప్రారంభించారు. పైలట్ ప్రోగ్రామ్‌లోనే మూడు లక్షలకు పైగా డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరారు. లక్ష మందికి పైగా వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారు. ఈ మూడు ప్రాంతాల్లో ప్రతిరోజూ 10 వేల కంటే ఎక్కువ రైడ్లు బుక్ అయ్యాయి. సహకార రంగంలో రూపొందించిన భారత్ టాక్సీ యాప్ వినియోగానికి సంబంధించి డ్రైవర్ల నుంచి ఎటువంటి కమీషన్ వసూలు చేయరని, అలాగే రద్దీ సమయాల్లో అధిక రుసుము వసూలు వంటివి ఉండవని, లాభాలు డ్రైవర్లకే పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు.

పడిపోయిన అటవీ ఉత్పత్తుల సేకరణ

- కారణాలు చెప్పని కేంద్ర ప్రభుత్వం
- పార్లమెంట్‌లో డేటా అందజేత

న్యూఢిల్లీ : కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు ప్రభుత్వం సేకరించే చిన్న అటవీ ఉత్పత్తుల (ఎంఎఫ్‌పి) సేకరణ బగా పడిపోయింది. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రభుతం గురువారం ప్రవేశపెట్టిన డేటా వెల్లడిస్తుంది. దీని ప్రకారం అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2024-25లో బాగా పడిపోయింది. 2023-24 నుండి 2024-25 వరకు 19 రాష్ట్రాలవ్యాప్తంగా సేకరించిన ఎంఎఫ్‌పి మొత్తం 92శాతానికి పైగా పడిపోయింది. వాయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా ఎంఎఫ్‌పిపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఓరమ్ ఈ డేటాను అందచేశారు. కనీస మద్దతు ధరతో చిన్న అటవీ ఉత్పత్తులను సేకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటివరకు రూ.19.65కోట్లను గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందచేసిందని మంత్రి చెప్పారు. గత మూడేళ్ళ కాలంలో రాష్ట్రాల వారీ సేకరణల డేటాను కూడా ఆయన సభకు అందచేశారు. 2022-23లో రూ.94.23కోట్ల విలువైన 26,744మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను రాష్ట్రాలు సేకరించగా, ఆ తర్వాత సంవత్సరానికి అది రెట్టింపు అయిందని డేటా సూచిస్తోంది. 2023-244లో రూ.124.3కోట్ల విలువైన 51,400 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను సేకరించారు. కానీ 2024-25నాటికి ఇది ఒక్కసారిగా తీవ్రంగా క్షీణించింది. కేవలం రూ.16.68 కోట్ల విలువైన 3.9 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను మాత్రమే సేకరించామని డేటా పేర్కొంది. డేటాను అందచేసిన ప్రభుత్వం ఎందుకు ఇంతలా తగ్గిపోయిందనే దానికి వివరణ ఇవ్వలేదు. అయితే రాష్ట్రాలన్నింటికీ ఒకే రకంగా ఈ పరిస్థితి లేదు. మిజోరాం, నాగాలాండ్, చత్తీస్‌ఘడ్, కర్ణాటక వంటి రాష్ట్రాలు బాగా ఉత్పత్తులను సేకరించగా, ఆంధ్ర, అస్సాం, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో మాత్రం బాగా తగ్గిపోయింది.

ఆంధ్రప్రదేశ్‌లోనూ తగ్గిన సేకరణ..

ఆంధ్రప్రదేశ్‌లో 415 విడివికెలు ద్వారా 123258 మంది లబ్దిదారులుండగా 6162.9 లక్షలను ఖర్చు చేసింది. 73 పిఎంజెవిఎంఎల ద్వారా 6,162 మంది లబ్దిదారులకు 307.55 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపింది. అయితే 2022లో 276.11 లక్షల విలువ చేసే 756.6 టన్నుల ఉత్పత్తులను సేకరించగా, 2024లో అది 170. 82 లక్షల విలువ చేసే 451.45 టన్నుల ఉత్పత్తులను మాత్రమే సేకరించింది. అంటే దాదాపు 305.15 టన్నుల ఉత్పత్తుల సేకరణ తగ్గిపోయింది.

CHANGE OF NAME
I, KISARI PADMA, W/o. Venkata Raji Reddy, Resident of H. No.77-2/1-14, Bhagth Singh Center, Near Gayatri School, Prakash nagar, Vijayawada Urban, NTR District, A. P. I have changed my name from **KESARI PADMA (Old Name)** To **KISARI PADMA (New name)** for all practical purposes.

HINDUJA HOUSING FINANCE
నమోదిత కార్యాలయం: నం. 27-ఎ, డెవలప్‌డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. ప్రధాన కార్యాలయం: నం. 167-169, 2వ అంతస్తు, అన్నా సాలై, సైదాపేట్, చెన్నై - 600015. ఫోన్: 044-30079113
బహిరంగ నోటీసు
మెస్సర్స్ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దాని శాఖలలో ఒకదానిని కొత్త చిరునామాకు మార్చిందని ప్రజలకు తెలియజేయడానికే ఇది.
పాత శాఖా చిరునామా: డోర్ నంబర్: 6-10-44/1, 1వ అంతస్తు, లక్ష్మీ ప్లాజా, అరండల్‌పేట, గుంటూరు - 522002.
ప్రస్తుత కస్టమర్లందరూ ఈ క్రింది కొత్త చిరునామాలో శాఖను సందర్శించవచ్చు/సంప్రదించవచ్చు:
కొత్త శాఖా చిరునామా: #139/3, సర్వే నెం.134-4-647, 3వ అంతస్తు, అమరావతి రోడ్డు, మునుస్వామి నగర్, పాండురంగ నగర్, గుంటూరు - 520034.
కంపెనీ సెక్రటరీ
చెన్నై - సిఒ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయితీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
నెం.15/2025-26 తేది: 04.02.2026
పర్యవేక్షక ఇంజనీర్, పంచాయతీరాజ్ సర్కిల్, ఒంగోలు పరిధిలోని 1 పనికి **అంచనా మొత్తం** రూ.50.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ది.07.02.2026, సా.5 గం.లనుండి లభ్యమగును. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లో చూడగలరు.
DIPRNo: 19007/CL/ADVT/1/1/2021-22
సం/- పర్యవేక్షక ఇంజనీర్, పంచాయతీరాజ్ సర్కిల్, ఒంగోలు

ఉబెర్, ఓలా తరహాలో 'భారత్ టాక్సీ' యాప్‌ను ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
శాఖా చిరునామా : 1వ మరియు 2వ అంతస్తు, డోర్ నెం. 44-65/1ఎ, టౌన్ వార్డ్ నెం.18, బ్లాక్ నెం.2, టి.ఎస్.నెం. 1847, ఎస్ఎల్‌వి ఆర్కేడ్, కొల్లా ఫారం సెంటర్, చంద్రమౌళి నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు (ఎపి) - 522007
రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు
ఏదైతే, దిగువసంతకందారు అయిన **మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇకపై చట్టంగా పిలువబడుతుంది క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీతలు, ఎవరి పేర్లయితే కాలం (బి)లో సూచించిన తేదిన దిగువ కాలం (సి) లో పేర్కొన్న పేర్లగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలును దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద చేసిన నిబంధనలలోని నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత తేదీలలో కాలమ్ (ఇ)లో వివరించిన కంపెనీతో తనఖా పెట్టిన ఆస్తులను కింద సంతకం చేసిన వ్యక్తి లాంఛనాప్రాయంగా స్వాధీనం చేసుకున్నాడు.
ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు క్రింద ఉన్న కాలమ్ (ఇ) లో పేర్కొన్న ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు అలాంటి ఏవైనా లావాదేవీలు కాలమ్ (డి) లో పేర్కొన్న మొత్తానికి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు మెసర్స్. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.
రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు మరియు చిరునామా/రుణ ఖాతా [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బకాయి మొత్తం [D]	ఆస్తి వివరాలు [E]	తేదీ [F]
1)	**Loan A/c Nos. HE01GUN00000026204 HE01GUN00000053476** **1.సత్యనారాయణ అన్నదాసు** **2.శివకుమారి అన్నదాసు** **3. మెస్సర్స్ ఓం శ్రీ సత్యదేవా కార్ ట్రావెల్స్ :** అందరి నివానం: డోర్ నెం.2-12ఎ మంచాలచేర్లోలు, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ - 522212.	**13-11-2025**	రూ. **40,25,909/-** 13-11-2025 నాటికి మరియు దానిపై వడ్డీ	ఆస్తి శ్రీ.సత్యనారాయణ అన్నదాసు (ధరభాస్తుదారు) కు చెందినది: భూమి మరియు భవనం యొక్క ఆ భాగం మరియు పార్శిల్ గుంటూరు జిల్లా చేర్లోలు ఉపజిల్లా, మంచాల గ్రామపంచాయతీ, మంచాలగ్రామం, మంచాల గ్రామకంటం, సర్వే డోర్.నం109/1, బ్లాక్ 2, డోర్ నంబర్ 2-12 ఎ,ఎకరాలు.10-08 సెంట్లలో 328 చదరపు గజాల ఆర్‌సిసి డాబా సరిహద్దు: 624 చ.అ.గు.లు ఆర్‌సిసి మరియు 43 చ.అ.గు.లు ఆర్‌సిసి లెట్రిన్. తూర్పు - పంచాయితీ బజార్, దక్షిణం - పద్మాల అప్పారావు మరియు ఇతరుల సైట్, పడమర - చిమట వెంకటేశ్వర్లు మరియు ఇతరుల సైట్, ఉత్తరం - మతి సామ్రాజ్యం మార్గం	**04.02.2026**
2)	**Loan A/c No. HE01GUN00000023916** **1) సుమలత గాదె** **2) కేశవరెడ్డి గాదె** ఇరువురి నివాసం: నెం.7-22, కొత్తరెడ్డి పాలెం, చేర్లోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522212. **3) శ్రీ వెంకటేశ్వర ఫుడ్స్ ,** నెం.18-137, రావి చెట్లు సెంటర్ కొత్తరెడ్డిపాలెం, పాత రెడ్డిపాలెం గ్రామం, ఆంధ్రప్రదేశ్ - 522212	**08-10-2025**	రూ. **28,92,107/-** 08-10-2025 నాటికి మరియు దానిపై వడ్డీ	ఆస్తి శ్రీమతి.గాదె సుమలత (ధరభాస్తుదారు) కు చెందినది: భూమి మరియు భవనం యొక్క ఆ భాగం మరియు పార్శిల్ గుంటూరు జిల్లా చేర్లోలు ఉపజిల్లా, చేర్లోలు గ్రామపంచాయితీ, పాత రెడ్డిపాలెం గ్రామం, సర్వే డి.నెం:388/1, 7వ బ్లాక్, పాత డోర్ నెం:7- 22, కొత్త డోర్ నెం: 18-7, 223 చదరపు గజాలు ఆర్.సి.సి..ఎకరాలు. 0-50 సెంట్లు. సరిహద్దు: తూర్పు: ఉమ్మడి మార్గము, దక్షిణం: గాదె సుబ్బారెడ్డి సైట్, పడమర: పంచాయితీ బజార్, ఉత్తరం: గాదె సత్యనారాయణ.	**04.02.2026**

తేది : 06.02.2026
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

IKF FINANCE
IKF Finance Limited
Regd. Off.: #40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA – 520 010
Phone: 91-866-2474644 Fax: 91-866-2485755
Website: ikffinance.com CIN: U65992AP1991PLC012736
31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక
(లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 52(4) తో చవగల రెగ్యులేషన్ 52 (8))
(మొత్తం రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31 డిసెంబర్, 2025 (ఆడిట్‌చేయనివి)	30 సెప్టెంబర్, 2025 (ఆడిట్‌చేయనివి)	31 డిసెంబర్, 2024 (ఆడిట్‌చేయనివి)	31 డిసెంబర్, 2025 (ఆడిట్‌చేయనివి)	31 డిసెంబర్, 2024 (ఆడిట్‌చేయనివి)	31 మార్చ్, 2025 (ఆడిట్‌చేసినవి)
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	22,808.47	22,242.60	16,753.67	62,983.99	46,117.29	65,024.92
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	6,166.90	6,103.10	3,757.64	14,902.66	10,908.24	14,476.05
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	6,166.90	6,103.10	3,757.64	14,902.66	10,908.24	14,476.05
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	4,630.37	4,548.81	2,808.18	11,133.65	8,146.50	10,794.73
5	కాల